TELANGANA RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

హైదరాబాద్, 12.07.2014:

**తెలంగాణ రిసోర్స్ సెంటర్** ఆధ్వర్యంలో శనివారం 'చంద్రం' భవన్‌లో **శ్రీ ప్రతాని రామకృష్ణ గౌడ్ దర్శకత్వం వహించిన జైహింద్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మించిన "సర్దార్ పాపన్న" తెలుగు** సినిమా ప్రదర్శింబడింది. నీ సినిమా 2006 సం॥లో విడుదల చేశఅరు. ఈ చిత్రానికి సంగీతం వందేమాతరం శ్రీనివాస్ అందించారు. అనంతరం 130 వ చర్చా కార్యక్రమం లో శ్రీ పంజాల జైహింద్‌గౌడ్, సినిమా కథానాయకుడు, ప్రొ॥ గట్టు సత్య నారాయణ, సోషియాలజీ డిపార్ట్‌మెంట్, ఉస్మానియా యూనివర్సిటీ, శ్రీ అంబాల నారాయణ గౌడ్, ప్రెసిడెంట్, గౌడ ఐక్య సాధన సమితి, శ్రీ దొమ్మాట వెంకటేష్, సోషల్ ఏక్టివిస్ట్ ....వక్తలుగా పాల్గొన్నారు.

సర్దార్ పాపన్న సామాజిక న్యాయంకోసం, అసమానతలు లేని సమాజ నిర్మాణంకోసం జీవితమంతా కృషిచేశారు. ఒక కల్లుగీత కార్మికుడి నుంచి గోల్కొండ నగరానికె రాజుగా ఎదిగారు. తెలంగాణలో జరుగుతున్న అన్యాయాలు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించి, బడుగు, బలహీన వర్గాలను ఐక్యపరచి రాజ్యాధికార సాధనకోసం ఎంతో కృషి చేశారని వక్తలు పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతంలో 12 కోటలు నిర్మించి, 30 వేల సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని గోల్కొండ కోటను జయించిన ఘనత పాపన్నది. ఇంతకాలం పాపన్న జీవిత చరిత్రను ఇప్పటివరకూ జానపద కళాకారులు కాపాడారు. ఇప్పుడైనా తెలంగాణ రాష్ట్రంలోని మొదటి ప్రభుత్వం పాపన్న చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్ళవలసిన అవసరం ఉన్నది. పాపన్న నిర్మించిన కోటలను పరిరక్షించి, పర్యాటక కేంద్రాలుగా వాటిని తీర్చిదిద్దాలని వక్తలు పేర్కొన్నారు.

సీమాంధ్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్నను ఒక దొంగగా, బందిపోటుగా ప్రచారం చేస్తూ పద్యాలు పెట్టినారు. కానీ పాపన్న చరిత్రను తెలుసుకున్న ఎవరైనా పాపన్న మానవీయ విలువలతో, ఎంతో నిజాయితీగా జీవించే ఒక గొప్ప పోరాట నాయకులు. ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి. ట్యాంక్‌బండ్‌పై పాపన్న విగ్రహాన్ని నెలకొల్పాలి. అని వక్తలు పేర్కొన్నారు. ప్రపంచస్థాయి చరిత్ర కలిగిన పాపన్న చరిత్రను స్థానికంగా కనుమరుగు చేయడం ఎంతో దుర్మార్గం. ఈ ప్రాంతంలో చరిత్రకారులు అగ్రకారులు అణగారిన వర్గాల చరిత్రను తొక్కిపట్టి తప6డు చరిత్రను వ్రాశారు. చరిత్రలో ఏడు ఘడియల రాజుగా చరిత్రలో నిలచిపోయారని వక్తలు తెలియజేశారు.

ఈ చర్చా కార్యక్రమంలో ఎం. వేదకుమార్, ఛైర్మన్, తెలంగాణ రిసోర్స్ సెంటర్, నర్సింగరావు, సాంబరాజు, ప్రొ॥ అడపా సత్యనారాయణ, వై కృష్ణ, అమర్‌నాథ్, వంశీధర్, సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

**నోట్:**

**రంజాన్ పవిత్రమాసం సందర్భంగా తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఛైర్మన్ శ్రీ ఎమ్. వేదకుమార్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ విందులో ముస్లిం సోదరులు, వక్తలు మరియు ఇతర మిత్రులు కలసి పాల్గొన్నారు.**

బోనకుర్తి సోమేశ్వర్
టిఆర్‌సి